# మునిపంపుల గ్రామంలో ఘనంగా మాజీ ప్రధాని జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 25:** మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత అటల్ బిహారీ వాజ్పేయి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పని చేయాలని మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ మునిపంపుల, కన్నెకంటి వెంకటేశ్వరా చారి అన్నారు. ఆయన చూపిన స్ఫూర్తితో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. అటల్ వాజ్పేయి 101వ జయంతిని మునిపంపుల బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. పరిస్థితిలు మారిన వ్యక్తిత్వం చంపుకోకుండా నిలబడిన గొప్ప మహానేత అని గుర్తు చేశారు. అవకాశం కోసం రంగులు మార్చకుండా విలువలతో కూడిన రాజకీయం చేసిన గొప్ప నాయకుడు ఆయన అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయాలు అందుకు విరుద్ధంగా ఉన్నాయని వివరించారు. అధికారం కోసం విలువలు మారుస్తున్న నాయకులకు కరదీపిక లాంటి గొప్ప వ్యక్తి అని, శత్రువులు సైతం శభాష్ అనే గొప్ప నాయకుడు. పదవి పాకులాడకుండా ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన బీజేపీ శిఖర సమానుడని వివరించారు.

# మాజీ ప్రధాని జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 25:** మాజీ ప్రధాని భారతమాత ముద్దుబిడ్డ అటల్ బిహారీ వాజ్పేయి జన్మదిననోత్సవం సందర్భంగా రామన్నపేట సుభాష్ సెంటర్లో వారికి నివాళులు అర్పించి గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య మాజీ సర్పంచ్ కట్ట యాదయ్య సీనియర్ నాయకులు ధర్మరాజు ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ బట్టి రమేష్ అక్కెనపల్లి సైదులు బాతుక నరేష్ శానకొండ బిక్షమాచారి ఎర్రబోయిన వెంకటేష్ పుట్ట బత్తుల వెంకటేష్ మూడుదుడ్ల రమేష్ సంగీశెట్టి నరేష్ రేపాక లింగస్వామి రాపోలు రమేష్ భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని, నూతన సర్పంచ్‌చే చంద్రుగొండ గ్రామ పంచాయతీలో మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చంద్రుగొండ గ్రామపంచాయతీ పరిధిలో క్రిస్మస్ పర్వదినమును పురస్కరించుకొని చంద్రుగొండ గ్రామంలోనీ గ్రామపంచాయతీ,చర్చి ఆవరణంలో సర్పంచ్ శ్రీమతి శ్రీ బక్కి కవిత- అశోక్, వారి ఆధ్వర్యంలో పనస, దానిమ్మ పండ్ల మొక్కలు కొన్ని పూల మొక్కలు నాటడం జరిగింది.



# చిన్నకోర్పోలు గ్రామ క్రైస్తవ సోదర, సోదరిమణులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

- క్రిస్మస్ ప్రేమ, శాంతి, ఆనందానికి పండుగ
- చర్చి పాస్టర్ మంద అశోక్ పాల్







**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోల్ గ్రామంలో యేసుక్రీస్తు జన్మించిన ఈ పవిత్రమైన రోజున మీరు మీ కుటుంబ సభ్యులు ఆత్మీయతతో, ఒకరి పట్ల ఒకరు ద్వేషాన్ని వదలి ప్రేమను కల్గి జీవించాలని, ఆ ప్రభువుని కోరారు.సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ప్రపంచానికి అందించిన ఏసు క్రీస్తు పుట్టినరోజూ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు.సేవా తత్పరతను,క్షమాగుణాన్ని బోదించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు పండుగ రోజు. కుటుంబ సమేతంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ, క్రిస్మస్ అనేది ప్రేమ,శాంతి, ఆనందానికి పండుగ ఈ పండుగ సందర్భంగా ప్రజలు తమ విభేదాలను మరిచి ఒకరి నొకరు సహాయం చేసుకుంటారు. క్రిస్మస్ సందేశం ప్రకారం మనం అందరం ఒక కుటుంబం, మనందరం మరొకరు కోసం ప్రేమ, మరియు సహాయం చేసుకోవాలి. క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులు మరి స్నేహితులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో ఈ పండుగ జరుపుకుంటారు. చిన్న కోర్పోల్ గ్రామంలోని నూతన పాలకవర్గ సభ్యులు గ్రామ సర్పంచ్ బానోత్ అనిత - బద్రు నాయక్, ఉప సర్పంచ్ తొగరు వెంకన్న,మరియు చెరువు ముందు తండా గ్రామ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ - శ్రీనివాస్, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్ క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిన్న కోర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది.

# తక్షణమే రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

**ఎస్.కె చాంద్ రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్**




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 25:** రామన్నపేట నియోజకవర్గాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె చాంద్ పత్రికా ప్రకటనలో తెలిపినారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక వెలుగు వెలిగిన రామన్నపేట నియోజకవర్గం గత 20 సంవత్సరాల నుంచి రామన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని రామన్నపేట నియోజకవర్గాన్ని ఆరు మండలాలను ఇతర నియోజకవర్గాల్లో కలిపారనినియోజకవర్గ కేంద్రంగా ఉన్న రామన్నపేట ను నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కలపడం వలన ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని తిరిగి రామన్నపేట ను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని తెలిపినారు రానున్న రోజుల్లో నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి రామన్నపేట నియోజకవర్గాన్ని సాధిస్తామని తెలిపినారు

# ఇస్కబావిగూడెంలో ఘనంగా క్రిష్టమస్ వేడుకలు

- ప్రేమ,కరుణ,మానవత్వానికి

**ప్రతీక క్రిస్మస్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/మాడ్గులపల్లి/డిసెంబర్25:** ప్రేమ, కరుణ, మానవత్వానికి ప్రతీక క్రిస్మస్ పండుగను ఇసుక బావిగూడెం గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం మాడుగులపల్లి మండలం ఇసుకబావిగూడెం గ్రామ పంచాయతీలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని గ్రామ ప్రజలతో కలిసి కేక్ కటింగ్ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకరక్షకుడైన ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గం, సేవాగుణం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని ఏసుక్రీస్తు అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు గ్రామ ప్రజలందరిపై ఉండాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఐక్యతతో క్రిస్టియన్లు క్రిస్మస్ వేడుకలను జరుపు కోవాలని ఆకాంక్షించారు. ఈసందర్భం గా ప్రజలందరికీ క్రిస్మస్,శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తంగేళ్ల సీతారాంరెడ్డి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ వల్లపుదాసు సంధ్య చంద్రశేఖర్ లతోపాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామపుర ప్రముఖులు క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# బోగారం సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్‌ని సన్మానించిన కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) దంపతులు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 25:** బోగారం గ్రామ సర్పంచిగా ఎన్నికైన కోనూరు సాయికుమార్ గౌడ్ ని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) దంపతులు ఘనంగా సన్మానించినారు అనంతరం కప్పల. రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ రామన్నపేట మండల వ్యాప్తంగా సర్పంచ్ గా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపినారు.

# మనసున్న మహారాజు బీజేపీ నాయకులు ఏలె చెంద్ర శేఖర్




**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 25:** భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ ఏలే చంద్రశేఖర్ గారి సౌజన్యంతో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ గారి జయంతి సందర్భంగా మన నాగారం గ్రామంలో తొంట పూజిత నగేష్ గారి కూతురుకు సైకిల్ ఇప్పించడం జరిగింది. పేద పిల్లలకు ఉచిత సైకిల్ ఇవ్వడం, తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతానని అన్నారు,బిజెపి నాయకులు, మండల అధ్యక్షులు బిజెపి వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గు గ్రామ క్రైస్తవ సోదర, సోదరిమణులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

**- క్రిస్మస్ ప్రేమ, శాంతి, ఆనందానికి పండుగ.**

**యువతరం యూత్ అధ్యక్షుడు జిల్లెల్ల అశోక్**



**తొలి అక్షరం/కొందుర్గు, డిసెంబర్ 25:** కొందుర్గు మండల మరియు గ్రామ ప్రజలకు యేసుక్రీస్తు జన్మించిన ఈ పవిత్రమైన రోజున మీరు మీ కుటుంబ సభ్యులు ఆత్మీయతతో, ఒకరి పట్ల ఒకరు ద్వేషాన్ని వదలి ప్రేమను కల్గి జీవించాలని, ఆ ప్రభువుని కోరారు.సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ప్రపంచానికి అందించిన ఏసు క్రీస్తు పుట్టినరోజూ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు.సేవా తత్పరతను,క్షమాగుణాన్ని బోదించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు పండుగ రోజు. కుటుంబ సమేతంగా సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ, క్రిస్మస్ అనేది ప్రేమ,శాంతి, ఆనందానికి పండుగ ఈ పండుగ సందర్భంగా ప్రజలు తమ విభేదాలను మరిచి ఒకరి నొకరు సహాయం చేసుకుంటారు. క్రిస్మస్ సందేశం ప్రకారం మనం అందరం ఒక కుటుంబం, మనందరం మరొకరు కోసం ప్రేమ, మరియు సహాయం చేసుకోవాలి. క్రిస్మస్ పండుగ ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులు మరి స్నేహితులతో కలిసి సంతోషకరమైన వాతావర ణంలో ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని యువతరం యూత్ అధ్యక్షుడు జిల్లెల్ల అశోక్ సందర్భంగా ప్రజలందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

